**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 01 ఫిబ్రవరి, 2021.**

## కాకుల్ని కొట్టి గద్దలకు వేసే బడ్జెట్

గత సంవత్సరం బడ్జెట్‌లో కేంద్రం కార్పొరేట్ ట్యాక్స్ 6.81లక్షల కోట్లు జమ అవుతుందని ప్రకటించినా, 4.46 లక్షల కోట్లు మాత్రమే వసూలు చేసింది. అంటే 2.5 లక్షల కోట్లు కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చారు. అదే సమయంలో ప్రజల నుండి వసూలు చేసే ఎక్సైజ్ డ్యూటీ పన్ను మాత్రం 2.67 లక్షల కోట్లు వస్తుందని చూపించి దాన్ని 3.61 లక్షల కోట్లు వసూలు చేసింది. అంటే కార్పొరేట్లు నుండి పన్నుల రాబడి తగ్గింది, ప్రజల నుండి భారాలు మోపి రాబడి పెంచింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎక్సైజ్ డ్యూటీ 3.35 లక్షల కోట్లు జమ అవుతున్నట్లు ప్రకటించి అగ్రి సెస్, పెట్రోలు, డీజిల్ మీద 2.5రూ॥లు, 4 రూ॥లు భారాలు మోపింది. అంటే రానున్న రోజుల్లో ప్రజల మీద భారాలు భారీ స్థాయిలో మోపడానికి సిద్ధమైందన్నమాట. అందుకనే ఈ బడ్జెట్ కాకుల్ని కొట్టి గద్దలకు వేసే బడ్జెట్ అని చెప్పవచ్చు.

కేంద్ర బడ్జెట్ మన రాష్ట్రానికి మరోసారి మొండిచేయి చూపెట్టింది. పూర్తి నిరాశకు గురి చేసింది. విశాఖ రైల్వే జోన్, రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పనికి ఆహార పథకం 150 రోజులు లాంటి వాటి ప్రస్తావనే లేదు. ఈ బడ్జెట్ ఎన్నికలు జరిగే తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల కోసం రూపొందించిన బడ్జెట్‌గా ఉంది. కడప ఉక్కు, పోలవరం ప్రాజెక్టు ప్రస్తావనలు లేవు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపుతో అసలే ఉపాధి కోల్పోయిన వారు మరిన్ని భారాలకు గురవుతారు. నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు నత్తనడకకు కారణమవుతుంది. రాష్ట్రాభివృద్ధికి తగిన కేటాయింపులు లేకపోగా ప్రత్యేక హెూదా, విభజన చట్టంలో హామీల ప్రస్తావనే లేదు. కొత్త ప్రాజెక్టులు లేకపోగా పెండింగులో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు లేవు.

కరోనా వలన కుదేలైన ప్రజలకు అనేక దేశాల్లో నగదు బదిలీ చేసినా మన బడ్జెట్‌లో నగదు బదిలీ ప్రస్తావనే లేదు. స్వయం సమృద్ధి పేరుతో దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని తెగనమ్మే ప్రైవేటీకరణ ప్రతిపాదనలు చేశారు. రక్షణ, ఇంధన, ఎయిర్ ఫోర్స్, రైల్వే వగైరా రంగాలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నది. ఎల్ఐసిలో కూడా 74% ఎఫ్.డి.ఐ.కి అనుమతిస్తుంది. మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఆదాయపన్నులో ఎటువంటి ఊరట లేదు. మొత్తంగా చూసుకున్నప్పుడు కాకుల్ని కొట్టి గద్దలకు వేసే బడ్జెట్. రాష్ట్రానికి చేసిన అన్యాయంపై పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల పార్లమెంట్ సభ్యులు నిలదీయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి